క్లుప్తంగా

హనుమత్ వాహనంపై సీతారాములు



గంభీరావుపేట: గంభీరావుపేటలోని 700 ఏళ్లనాటి శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతారాములు హనుమత్ వాహనంపై పుర వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో హోమం, బలిహరణం నిర్వహించారు.

ప్రమాణ స్వీకారం



వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 9న ముగియగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి కే. గోపికృష్ణ శుక్రవారం ప్రమాణస్వీకారోత్సవం చేయించి సర్టిఫికెట్లు అందజేశారు. మొదటి అధ్యక్షుడిగా గుండా రవి, మిగతా కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారి భీమా మహేశ్ బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా గుండా రవి, గుడిసె సదానందం, ఉపాధ్యక్షుడిగా కట్కం జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణరెడ్డి, కోశాధికారిగా బొజ్జ మహేందర్, క్రీడలు- సాంస్కృతిక కార్యదర్శిగా గుజ్జే మనోహర్, సహాయ కార్యదర్శిగా నాగుల సంపత్‌గౌడ్, గ్రంథాలయ కార్యదర్శిగా పంపరి శంకర్, మహిళా న్యాయవాదులు ప్రతినిధిగా జక్కుల పద్మ, సీనియర్ ఈసీ మెంబర్లుగా కనికరపు కనపర్తి రాజశేఖర్, శ్రీనివాస్, తమిరి అన్నపూర్ణ, జూనియర్ ఈసీ మెంబర్లుగా గుడిపల్లి మహేష్, బూర సరిత, యామ తిరుపతిలు ప్రమాణ స్వీకారం చేశారు.

ఘనంగా పెద్దమ్మ కల్యాణం



ఆలయంలో కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని హరిదాస్‌నగర్‌లో పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణ వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఆలయ ఆవరణలో పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణం వైభవంగా జరిపించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు మెండే శ్రీనివాస్, వంగ మల్లారెడ్డి, గంగన్న, పర్శురాములు, ముదిరాజు సంఘం అధ్యక్షులు దేవయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తకు అండగా నిలిచిన గ్రామస్తులు



లతకు సాయం అందజేస్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: గ్రామంలో ఆశకార్యకర్తగా సేవలందించిన లత అనారోగ్యం బారిన పడగా గ్రామస్తులు అండగా నిలిచారు. దుమాలకు చెందిన నిరంక లత ఆశకార్యకర్తగా పనిచేసింది. ఇటీవల క్యాన్సర్‌తో బాధపడుతోంది. వైద్య ఖర్చుల కోసం కూడా డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులు ముందుకొచ్చి విరాళాలు పోగుచేసి రూ.56,300 శుక్రవారం అందజేశారు. మాజీ సర్పంచ్ కదిరె రజిత, మాజీ ఎంపీటీసీ కొలనూరి శంకర్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, గ్రామస్తులు ఉల్లి బాలయ్య, అందె చంద్రయ్య, రామిండ్ల ప్రసాద్, సోమారపు శరవింద్, ఆంజనేయులు, సూర్యం, రాజిరెడ్డి గోపాల్, రాజు, మనోజ్ ఉన్నారు.

తీరిన నీటి సమస్య



కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలో కొన్ని రోజులుగా నీటి సమస్య ఉండగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా చొరవతో పరిష్కారమైంది. గ్రామంలోని రెండో వార్డులో ఉన్న బోరులో మోటారు కాలిపోయి నెలలు గడుస్తోంది. స్థానిక అధికారులు పరిష్కరించకపోవడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆది ఆదేశాలతో బోరుకు మరమ్మతు చేయించి శుక్రవారం కాలనీవాసులకు నీరందించారు. నాయకులు పుల్కం మల్లేశం, జింక శ్రీనివాస్, సింగం నారాయణ, రామచంద్రం, బాబు, అనూక్, బాబు, రాజేశం, ఏదారపు రవీందర్ తదితరులు ఉన్నారు.



సిరిసిల్ల టౌన్: గాంధీచౌక్‌లో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, ప్రభాకర్‌గౌడ్, తదితరులు



బోయినపల్లిలో ..

పూలే జీవితం ఆదర్శనీయం

- మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు

సిరిసిల్ల టౌన్ : మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అన్ని వర్గాలకు ఆదర్శనీయమని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్‌లో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. వచ్చే ఏడాదిలో జిల్లా కేంద్రంలో మహనీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కే.కే.మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాలు..పార్టీల ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ప్రజాసంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్శహన్మాండ్లు ఆధ్వర్యంలో కలెక్టరేట్ చౌరస్తాలో నిర్వహించగా విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కే.కే. మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో, బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీపీఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ నేతృత్వంలో జయంతిని నిర్వహించారు.



ముస్తాబాద్‌లో జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో, వేములవాడ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతి బాపూలే జయంతిని నిర్వహించారు.

వేములవాడరూరల్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. వేములవాడలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

గంభీరావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సామాజిక సేవలను కొనియాడారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని అంబేడ్కర్ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో జ్యోతిబా పూలే దంపతుల విగ్రహానికి యూటీఎఫ్ నేతలు నివాళి అర్పించారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు.



సిరిసిల్లకల్చరల్: నివాళి అర్పిస్తున్న కవులు



తంగళ్లపల్లి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద..

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ సంఘాలు, అన్ని కులసంఘాల ఆధ్వర్యంలో చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ముస్తాబాద్: గూడెం, బందనకల్, చిప్పలపల్లి, ముస్తాబాద్, కొండాపూర్ గ్రామాల్లో పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇల్లంతకుంట: మండలంలోని ముస్కాన్‌పేటలో పూలే విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి పూలమాలవేసి నివాళి అర్పించారు. మండలకేంద్రంలో, పెద్ద లింగాపూర్ జ్యోతిరావు బాపూలే జయంతి సందర్భంగా చిత్రపటాల వద్ద నివాళి అర్పించారు.

వీర్నపల్లి: గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.

ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్



గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్య నారాయణ గౌడ్‌ను సన్మానిస్తున్న మంత్రి తుమ్మల

సిరిసిల్ల: బాగా చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ కోరారు. జిల్లా కేంద్రంలోని సినారె స్మారక జిల్లా గ్రంథాలయంలో శుక్రవారం మంత్రులు పాల్గొన్నారు. గ్రంథాలయంలో చదువుతున్న యువతీ, యువకులతో మంత్రులు మాట్లాడారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు ఉన్నాయా..? గ్రంథాలయంలో వసతులు ఎలా ఉన్నాయని ఆరాతీశారు. బాగా చదువుకుని అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని మంత్రులు కోరారు. అంతకు ముందు మహాత్మా జ్యోతిభాపూలే జయంతి వేడుకల్లో మంత్రులు పాల్గొన్నారు. గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ నేత కె.కె.మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ మహేశ్ బీ గితే, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండి ప్రకాశ్, సంగీతం శ్రీనివాస్, కూర రవీందర్, సూర దేవరాజు, వైద్య శివప్రసాద్, చంద్రకళ, నర్సయ్య, గోలి వెంకటరమణ, పర్శహన్మాండ్లు, ఆకునూరి బాలరాజు, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సిరిసిల్లకల్చరల్: జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం శుక్రవారం లహరి మినీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేయించి, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చేర్మెన్ వెల్ముల స్వరూప, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రులు

కురుమ హాస్టల్‌కు స్థలం కేటాయించాలి

బోయినపల్లి: జిల్లా కేంద్రంలో కురుమ హాస్టల్, కురుమ సంఘం భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించాలని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య, నాయకులు సంబ లక్ష్మీరాజం తదితరులు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కురుమ, గొల్ల సామాజిక వర్గాలు ఒకటి కాదని నిర్ధారణ చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో కోరారు. వీరివెంట మండల నాయకులు ఉన్నారు.

కొదురుపాకలో బస్సులు నిలపాలి

మండలంలోని కొదురుపాక వాటర్‌ట్యాంకు వద్ద ఆర్టీసీ బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకులు కత్తెరపాక రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పలువురు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంకర్ వద్ద బస్సులు ఆపకుండా, రింగ్ రోడ్డు, ఫోర్‌లేన్ బ్రిడ్జి పరిసరాల్లో బస్సులు నిలుపుతున్నారని, వివిధ ఉపాధి పనుల నిమిత్తం కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల పట్టణాలకు వెళ్తారని బస్సులు నిలపకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు వాపోయారు. ఇక్కడ కత్తెరపాక మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కే.ఆనంద్, మచ్చ ప్రశాంత్, మనోహర్ తదితరులు ఉన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న కనుకయ్య, తదితరులు

దళారులకు ధాన్యం విక్రయించొద్దు

రుద్రంగి: రైతులు కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. శుక్రవారం అధికారులు, నాయకులతో కలిసి మానాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏవో ప్రియదర్శిని, ఐకేపీ సిబ్బంది, అధికారులు, నాయకులు జక్కు మోహన్, వంశీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం, చిక్కుడువానిపల్లె, వెంకట్రావు పల్లె, సోమారంపేట, రేపాక, జంగారెడ్డి పల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు అల్లెపు రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పోతుగల్ ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి అన్నారు. నామాపూర్, మద్దికుంట, మోహినికుంట, రాంరెడ్డిపల్లె గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రుద్రంగి : మానాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

తప్పు గుర్తించి.. ఆపై తొలగించి



ఫ్లెక్సీ లేకుండానే సభ నిర్వహణ

పెద్దూరు అపెరల్ పార్క్‌లో టెక్స్‌పోర్టు యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై గల ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ఎంపీ బండి సంజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ల ఫొటోలు ముద్రించలేదు. సభ ప్రారంభానికి ముందే గుర్తించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా గుర్తించారు. వివాదం ఎందుకనే భావనతో వెంటనే స్పందించారు. మంత్రులు రావడానికి ముందే ఫ్లెక్సీ తీసివేయించారు. ఫ్లెక్సీ లేకుండానే సభ కానిచ్చారు. మంత్రులు వచ్చే సమయానికి ఫ్లెక్సీలు తొలగించి సభావేదికపై ఖాళీగా ఉంచారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్న సిరిసిల్ల

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య సిబ్బందితో రోగ నిరోధకతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా. ఎండీ.అఫీజా మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, ఇతర కారణాలతో ఇప్పటివరకు టీకాలు వేయించుకోని పిల్లలకు ఈనెల26 నుంచి 28 వరకు, మే 21 నుంచి 28 వరకు, జూన్ 23 నుంచి 30 వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి వ్యాక్సిన్‌లు వేయనున్నట్లు తెలిపారు. ఎంపీవో మీర్జా అహ్మద్ బేగ్, ఎంఈవో భూక్య రాజు, మెడికల్ అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షాపరులకు అన్నప్రసాదం



కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటలో హనుమాన్ మాలధారులకు మాజీ ఎంపీటీసీ షేక్ యాస్మిన్ పాషా దంపతులు శుక్రవారం అన్నప్రసాదం అందించారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో హనుమాన్ దీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ దంపతులు షేక్ యాస్మిన్, ఫిరోజ్ పాషా స్వాములకు భిక్ష (భోజనం) స్వయంగా సమకూర్చి వడ్డించారు.

బహుదూరపు బాటసారులు



సిరిసిల్ల: హనుమాన్ జయంతి నాటికి కొండగట్టుకు చేరాలనే లక్ష్యంతో రెండురోజుల క్రితం నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండలం ప్రాజెక్టు రామగుడు గ్రామానికి చెందిన ఇద్దరు హనుమాన్ భక్తులు పాదయాత్రగా వేములవాడకు చేరుకున్నారు. వేములవాడలో రాజన్నను దర్శించుకుని అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కొండగట్టుకు వెళ్తున్నారు. ప్రాజెక్టు రామగుడుకు చెందిన ప్రణీత్, రాజిరెడ్డి హనుమాన్ మాల ధరించి ఇలా జెండా పట్టుకుని, 115 కిలోమీటర్లు నడిచి కొండగట్టుకు చేరనున్నారు. ఎక్కడ హనుమన్ భక్తులు ఉంటే.. అక్కడే భిక్ష (భోజనం) చేస్తూ.. ఎర్రటి ఎండలోనూ కాళ్లకు చెప్పులు లేకుండా వెళ్తున్న ఈ బహుదూరపు బాటసారులు శుక్రవారం వేములవాడ శివారులో కనిపించారు. దర్పల్లి నుంచి సిరికొండ, చీమన్‌పల్లి, మరిమడ్ల, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, హన్మాజీపేట, మల్లారం, వేములవాడ వరకు భక్తిమార్గంలో పాదయాత్ర చేస్తున్న ప్రణీత్, రాజిరెడ్డి శనివారం కొండగట్టుకు చేరుకోనున్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కోనరావుపేట: మల్కపేటలో సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు శుక్రవారం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. వేడుకల్లో ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి చల్మెడ ఆనందరావు, వారి కుటుంబ సభ్యులు చల్మెడ వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మండల నాయకులు, భక్తులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని నాగాయపల్లి వద్ద శుక్రవారం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు. అచ్చన్నపల్లికి చెందిన శివ, ప్రణీత్, మర్రిపల్లికి చెందిన భానుసింగ్ బైక్‌పై వస్తూ నాగాయపల్లి వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. వీరిని వెంటనే 108లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ శివ, భానుసింగ్‌ను కరీంనగర్‌కు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

కోనరావుపేట: మండలంలోని రామన్నపేట దాసాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా గరుగుల నాగిరెడ్డిని శుక్రవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎర్ర దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా కొలనూరి నర్సింహారెడ్డి, కార్యదర్శిగా సుదగోని సాయికృష్ణ, కోశాధికారిగా ఎర్ర దేవరాజు, సలహాదారులుగా ఎల్లయ్య, తిరుపతి, నేతుల దేవరాజు, రేకుల లక్ష్మారెడ్డిని ఎన్నుకున్నారు.

ఎడ్లబండ్ల ప్రదక్షిణ



ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరులో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. ఎడ్లబండ్లు, వాహనాలను ఆలయం చుట్టూ తిప్పారు. ఈనెల 6న స్వామివారి కల్యాణోత్సవం జరగగా శుక్రవారం ఎడ్ల బండ్ల ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం రథోత్సవ నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కందికట్కూర్, నర్సక్కపేట, చొక్కారావుపల్లె, మల్లాపురం, తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌లో శ్రీ శివకేశవుల ఆలయ పంచాహ్నిక వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి శ్రీసీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ధ్వజారోహణం, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అర్చనలు, హోమం చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ తన్నీరు మలహర్‌రావు, మాజీ సర్పంచ్‌లు తన్నీరు గౌతంరావు, తదితరులు పాల్గొన్నారు.

• ఘనంగా బ్రహ్మోత్సవాలు

కోనరావుపేట: మామిడిపల్లిలో శ్రీసీతారాముల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం బ్రాహ్మణ సదస్యం, ఎడ్లబండ్లు తిరుగుట, పంచసూక్త హవనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ముస్తాబాద్: రాజ్యాంగ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్, చీకోడు గ్రామాల్లో జైబాపు జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల ఇన్‌చార్జి నాగంకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్ చైర్మన్ వెల్ముల రామ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వనిత, కొండం రాజిరెడ్డి, గజ్జల రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

• మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: యువ వికాసం పథకాన్ని గ్రామాల్లో మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం మల్లేశం అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో వీవో అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు బైరి జ్యోతి, సీసీలు పాల్గొన్నారు.

• నల్ల బ్యాడ్జీలతో నిరసన

ఎల్లారెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ కొత్త సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లింలు మండలకేంద్రంలోని మసీద్‌లో నల్లబ్యాడ్జిలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్, ఉపాధ్యక్షుడు లాల్ మహమ్మద్, కోశాధికారి హైమద్, సభ్యులు బాబా, డాక్టర్ హైమద్, షరీఫ్, ఖాదర్, చాంద్‌పాషా, ముజఫర్, మాజీద్, రఫిక్ తదితరులున్నారు.

• గుండెపోటుతో రిటైర్డ్ టీచర్ మృతి

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ నారాయణరెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. నారాయణరెడ్డి మండల కేంద్రంలోని పెద్దబడిలో గణిత ఉపాధ్యాయుడిగా పనచేశారు. రిటైర్‌మెంట్ తర్వాత స్వగ్రామంలో బొప్పాపూర్‌లో ఉంటున్నాడు. అయితే హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతిచెందాడు.